**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 04.03.2017.**

# రద్దు అయిన పాత నోట్లను మార్చే ముఠా అదుపులోనికి తీసుకున్న పోలీసులు.

**వారి వద్ద నుండి రూ. 7లక్షల 23 వేల పాత నగదు, 10 సెల్‌ఫోన్స్, రెండు మోటారు సైకిళ్ళు మరియు ఒక షిఫ్ట్ కారు స్వాధీనం.**

ది.03.03.2017న సాయంత్రం సమయంలో నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పి.డబ్ల్యూ.డి.గ్రౌండ్ నందు ఎవరో కొందరు వ్యక్తులు రద్దు అయిన పాత నోట్లను మార్చుతున్నట్లు రాబడిన ముందస్తు పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరియు సూర్యారావుపేట పోలీసుల సహాయంతో పి.డబ్ల్యూ.డి.గ్రౌండు నందు నోట్లమార్చడానికి వచ్చిన 10 మంది ముఠాలో 8 మందిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి రూ.7 లక్షల 23 వేల పాత వెయ్యి మరియు ఐదు వందల నోట్లను, ఒక షిఫ్ట్ కారును, రెండు మోటారు సైకిళ్ళను మరియు 10 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. మిగిలిన ఇద్దరు వ్యక్తులు పరారిలో ఉన్నారు.

వివరాల్లోకి వెళితే....

నిందితులు విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారైన తోట సాయివెంకట్(31), తుమ్మపూడి కమల్‌కుమార్ (38), చిరువెళ్ళగోపాలకృష్ణ (24), నల్లా హరీష్ (32), చింతా కిషోర్ కుమార్ (36), కడవకొల్లు వెంకటేశ్వర రావు (38), జొన్నలగడ్డ జీవన్ (25) కరిమి కొండ విజయ్ కుమార్ (26) మరియు పరారిలో ఉన్న ఇద్దరు మొత్తం పది మంది కలిసి ఒక బృందంగా ఏర్పడి ఎక్కువ కమీషన్ పద్దతిలో రద్దు అయిన పాత నోట్లను తీసుకుని వారికి కొత్త నోట్లను ఇచ్చేవిధంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ క్రమంలో సాయివెంకట్, తుమ్మపూడి కమల్‌కుమార్, మరియు నల్లా హరీష్ మరి కొంత మంది నగరంలోని కొందరు అమయాక ప్రజలు మరియు వృద్దుల వద్దకు వెళ్ళి మీదగ్గర ఏమైనా పాత రద్దు కాబడిన వెయ్యి మరియు ఐదు వందల నోట్లు ఉన్నాయా వాటిని మాకు ఇస్తే కమీషన్ పద్దతిలో మీకు వాటిని మార్చి మీకు ఇస్తాము అని చెప్పి వారి వద్ద ఉన్న నగదును తీసుకుని ఆ నగదును చిరువెళ్ళగోపాలకృష్ణ, చింతా కిషోర్ కుమార్ మరియు పరారిలో ఉన్న వ్యక్తి కలిసి ఆ పాత నగదును కొత్త నగదుగా మారుస్తారు. వీరందరు కలిసి నిన్న అనగా ది.03.03.2017న సాయంత్రం పి.డబ్ల్యూ.డి.గ్రౌండు నందు కలుసుకుని వారి వద్ద ఉన్న పాత నగదును తీసుకు వెళ్ళడానికి వచ్చిన సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరియు సూర్యారావుపేట పోలీసుల సహాయంతో ముఠాను అదుపులోనికి విచారించి వారి వద్ద నుండి రూ.7 లక్షల 23 వేల పాత వెయ్యి మరియు ఐదు వందల నోట్లను, ఒక షిఫ్ట్ కారును, రెండు మోటారు సైకిళ్ళను మరియు 10 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటిపై సూర్యారావుపేట పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

---xx---